హైదరాబాద్
16-9-2023
సంపుటి:08
సంచిక: 357
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor: G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole



## నిఫా.. యమ డేంజర్!

కేరళలో వైరస్ కలకలం.. కొత్తగా మరో కేసు

మొత్తం ఆరు.. ఇప్పటికే ఇద్దరి మృతి

కోజికోడ్ జిల్లాలో వ్యాప్తి.. బడులకు సెలవు

అప్రమత్తమైన తమిళనాడు, కర్ణాటక

వైరస్‌తో మరణాల రేటు 40-70 శాతం

తిరువనంతపురం, సెప్టెంబరు 15: కేరళను నిఫా వైరస్ కలవరపరుస్తోంది. శుక్రవారం మరో కొత్త కేసు బయటపడింది. 39 ఏళ్ల వయసున్న

2లో

## ఉగ్రమూక పీచమణిచేందుకు..



- మూడో రోజూ సాగిన ఎన్‌కౌంటర్
- గాయాలతో సైనికుడి వీర మరణం
- పీర్‌పంజాల్‌లో నక్కిన ఉగ్రవాదులు

శ్రీనగర్, సెప్టెంబరు 15: ఉగ్రవాదుల ఏరివేతకు జమ్మూకశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలో సైన్యం చేపట్టిన ఆపరేషన్ కొనసాగుతోంది. బుధవారం మొదలైన ప్రక్రియ.. శుక్రవారం కూడా ముగింపునకు రాలేదు. ఇప్పటికే ఆర్మీ కర్నల్, మేజర్, పోలీస్ డీఎస్పీ చనిపోగా.. కాల్పుల్లో గాయపడిన

## ఎన్నికలే అజెండా!

### హైదరాబాద్ వేదికగా నేడు సీడబ్ల్యూసీ భేటీ

ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు, ఇండియా కూటమిపైనే ప్రధానంగా చర్చ

మణిపూర్ అల్లర్లు, విదేశీ విధానంపైనా..

'జమిలి' చర్చ ముంగిట కీలక సమావేశం

నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా హాజరు కానున్న 84 మంది సభ్యులు

రేపు సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం.. సాయంత్రం 5 గంటలకు విజయభేరి సభ

6 హామీల్ని ప్రకటించనున్న సోనియా..

వేదికపై సీడబ్ల్యూసీ సభ్యులు, రేవంత్, భట్టి, ఠాక్రే

2లో






## మణిపూర్ హింసాకాండలో 175 మంది బలి

32 మంది అదృశ్యం.. 1,108 మందికి గాయాలు

4,786 ఇళ్లు దహనం..

మణిపూర్ పోలీసుల ప్రకటన

ఇంఫాల్: జాతుల మధ్య ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడుకుతోంది. ఈ ఏడాది మే నెలలో హింసాకాండ

## నిశ్శబ్ద యుద్ధం!

టీడీపీతో సంబంధం లేకుండానే స్పందన

తొలుత హైదరాబాద్‌లో ఐటీ నిపుణులు భగ్గు

ఆ స్ఫూర్తితో విజయవాడ, బెంగళూరులోనూ

మహిళలు, యువతే ముందుండి నినాదాలు

వివిధ నగరాల్లో, కాలనీల్లో సంఘీభావ భేటీలు

బాబు అరెస్టు శోచనీయం: సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ

బాబు కోసం కదిలిన బెంగళూరు

అరెస్టును ఖండిస్తూ ఐటీ ఉద్యోగుల భారీ ప్రదర్శన

'ఐ యామ్ విత్ సీబీఎన్' అంటూ నినాదాలు

వేలాదిగా ఫ్రీడమ్ పార్కు వద్దకు చేరిన యువత



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడును అరెస్టు చేసి సరిగ్గా వారం! ఒక్కో రోజు గడిచేకొద్దీ జనంలో ఆయనకు మద్దతు పెరుగుతోంది. ఆయన అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన జ్వాలలు ఎగసిపడుతున్నాయి. అది కూడా... ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధంలేని వర్గాలు స్వచ్ఛందంగా రోడ్లెక్కి మరీ 'వియ్ ఆర్ విత్ బాబు' అని నినదిస్తుండటం గమనార్హం. తెలుగు వారు ఎక్కడ ఉంటే అక్కడ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి మహిళలు, యువత ఈ నిరసన ప్రదర్శనల్లో అగ్రభాగాన నిలుస్తున్నారు. చంద్రబాబును గత శనివారం ఉదయం నంద్యాలలో అరెస్టు చేశారు. ఆయనను రిమాండ్‌కు పంపే అవకాశం ఉండదని,



## వైద్య విద్యలో నవశకం

ఏటా 10 వేల మంది డాక్టర్లు తెలంగాణ నుంచే

ఒకేరోజు 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం

వర్చువల్‌గా క్లాసులు ప్రారంభించిన సీఎం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇది ఉజ్వల ఘట్టం..

వచ్చే ఏడాదికి జిల్లాకో మెడికల్ కళాశాల పూర్తి

34 కాలేజీలంటే 34 అద్భుతమైన దవాఖానలు..

ప్రతిచోట అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు

85% సీట్లు మన బిడ్డలకే దక్కడం గొప్ప విజయం..

దేశ వైద్యరంగంలో కీలకంగా మారనున్న తెలంగాణ..

ఎకసెక్కాలు చేసిన చోటే అద్భుత విజయం

కేసీఆర్ కిట్ అమలు వెనుక గొప్ప ఫిలాసఫీ..

గర్భిణులకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్లు చాలా బాగున్నాయి

వైద్యారోగ్యశాఖ, మంత్రి హరీశ్‌రావుపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసల జల్లు

భారతదేశ చరిత్రలో సరికొత్త రికార్డు

2లో

## జీవితాంతం మేం మీకు రుణపడి ఉంటాం

ఏపీలో ఒకేసారి ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించిన సీఎం జగన్

విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో వైద్య కళాశాలలు

వరల్డ్‌క్లాస్ సౌకర్యాలతో మెడికల్ కాలేజీలు నిర్మించడంపై వైద్య విద్యార్థుల ఆనందం

విజయనగరం: ఏపీ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు ఐదు కొత్త వైద్య కళాశాలలను సీఎం వైఎస్ జగన్ శుక్రవారం ప్రారంభించారు. తద్వారా వైద్య విద్యలో సరికొత్త అధ్యాయయునికి నాంది పలికారు. విజయునగరం, ఏలూరు, రాజమహేంద్రుమురం, మచిలీపుట్నం, నంద్యాలలో కొత్తగా ఏర్పాటైున ప్రభుత్వ వైద్య కళాశాలలను సీఎం జగన్ ప్రారంభించారు. విజయనగరం గాజులరేగలో 70 ఎకరాల సువిశాల స్థలంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ప్రారంభించి.. ఆ ప్రాంగణం నుంచి వర్చువల్‌గా మిగతా నాలుగు మెడికల్ కాలేజీలను ప్రారంభించారాయన. %వరల్డ్‌క్లాస్ ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఈ మెడికల్ కాలేజీలు ఈ విద్యా సంవత్సరం నుంచే ఎంబీబీఎస్ మొదటి ఏడాది తరగతులు అందుబాటులోకి రావడంతో వైద్య విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సీఎం సార్, మన రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో ఇన్ని మెడికల్ కాలేజీలు నిర్మించడంపై మేం మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. నేను ఆర్థికంగా వెనకబడిన కుటుంబం నుంచి వచ్చాను, మా



# నేడే కాంగ్రెస్‌లోకి తుమ్మల

**సోనియా, రాహుల్ సమక్షంలో చేరిక.. సీడబ్ల్యూసీ భేటీకి ముందే..**

**మళ్లీ కాంగ్రెస్‌లోకి నల్లాల ఓదెలు.. నేడు కోమటిరెడ్డి సమక్షంలో జిట్టా..**

**ఈ నెల 18 లేదా 19న ఢిల్లీలో చేరనున్న వేముల వీరేశం**

**హైదరాబాద్ వేదికగానే కాంగ్రెస్‌లోకి షర్మిల.. నేడు లేదా రేపు**



హైదరాబాద్/ఖమ్మం, అసెంబ్లీ ఎన్నికల ముంగిట అధికార బీఆర్ఎసకు పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమైంది. శనివారం హైదరాబాద్‌కు వస్తున్న ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెసలో చేరనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సీడబ్ల్యూసీ సమావేశాల ప్రారంభానికి ముందే మధ్యాహ్నం 2 గంటల సమయంలో తుమ్మల కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు పేర్కొన్నాయి. తుమ్మలను కాంగ్రెసలోకి తీసుకువచ్చేందుకు ఆ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు ఆధ్వర్యంలో అధిష్ఠానం గత కొంతకాలంగా సంప్రదింపులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడివిడిగా తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తుమ్మలతో సునీల్ కనుగోలు సంప్రదింపులు కొలిక్కి రావడంతో.. శుక్రవారం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తదితర నేతలు హైదరాబాద్‌లోని తుమ్మల నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను లాంఛనంగా ఆహ్వానించారు. శనివారం మంచిరోజైనందున సోనియాగాంధీ సమక్షంలో చేరిక కార్యక్రమం పెట్టుకుందామని వారు ప్రతిపాదించినట్లు, ఇందుకు తుమ్మల కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.

**ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎసకు భారీ నష్టం..!**

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలపై తుమ్మల ప్రభావం బలంగా ఉంది. మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో మంత్రి పదవులు నిర్వహించిన తుమ్మల.. అభివృద్ధి పనులపైనే ప్రధానంగా దృష్టి పెట్టి జిల్లాపై తనదైన ముద్ర వేశారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన రోజుల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభావం నామమాత్రంగానే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. ఆ ఎన్నికల్లో పది నియోజకవర్గాలు కలుపుకొని బీఆర్ఎస్ 1.55 లక్షల ఓట్లు మాత్రమే సాధించగలిగింది. ఇందులో కొత్తగూడెంలో సాధించిన ఓట్లే 50 వేలు ఉన్నాయి. అవే ఎన్నికల్లో టీడీపీకి 4.77 లక్షల ఓట్లు వచ్చాయి. దీంతో టీడీపీ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టిన సీఎం కేసీఆర్.. ఆ పార్టీలో బలమైన నేతగా ఉన్న తుమ్మలను బీఆర్ఎసలో చేర్చుకుని ఎమ్మెల్సీ స్థానాన్ని, మంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ తర్వాత పాలేరుకు జరిగిన ఉప ఎన్నికలో తుమ్మల నాగేశ్వరరావు భారీ ఆధిక్యంతో గెలిచారు. ఆపై జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున టీడీపీ నేతలను బీఆర్ఎసలోకి తీసుకువచ్చారు. దీంతో 2018 ఎన్నికల్లో బీఆర్ఎసకు 6.77 లక్షల ఓట్లు వచ్చాయి. అయినా.. ఆ ఎన్నికల్లో జిల్లాలోని ఖమ్మం మినహా అన్ని స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైంది. పాలేరులో తుమ్మలపై కాంగ్రెస్ నుంచి గెలిచిన కందాళ ఉపేందర్‌రెడ్డి ఆ తర్వాత బీఆర్ఎసలో చేరారు. వచ్చే ఎన్నికలకుగాను పాలేరు టికెట్ ఉపేందర్‌రెడ్డికే ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా తుమ్మల పట్ల సానుభూతి పెల్లుబికింది. ఇదే అదనుగా చక్రం తిప్పిన కాంగ్రెస్ అధిష్ఠానం.. తుమ్మలను తమ పార్టీలో చేరేలా ఒప్పించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాపాటు జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లోనూ తుమ్మల ప్రభావం ఉంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలపై గురి పెట్టిన నేపథ్యంలో తుమ్మల వంటి బలమైన నేత ఆ పార్టీలో చేరడం బీఆర్ఎసకు పెద్ద దెబ్బేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే తుమ్మలను ఖమ్మంనుంచి పోటీచేయించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తుండగా.. ఆయన మాత్రం పాలేరునుంచి పోటీ చేసేందుకే మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది.

**కాంగ్రెసలో చేరనున్న వీరేశం, జిట్టా**

నల్లగొండ: నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురైన జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరనున్నారు. బాలకృష్ణారెడ్డి శనివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనుండగా, వీరేశం 18 లేదా 19న ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ ఇద్దరు నాయకుల చేరిక పట్ల ఎంపీ కోమటిరెడ్డి మొదట్లో అభ్యంతరం తెలిపారు. అయితే పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని ఒప్పించారు.

**మళ్లీ కాంగ్రెసలోకి ఓదెలు**

మంచిర్యాల: చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్లాల ఓదెలు, ఆయన భార్య, మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు.

**హైదరాబాద్ వేదికగానే కాంగ్రెస్‌లోకి షర్మిల**

హైదరాబాద్ వేదికగానే వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశాల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్న ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్‌లో చేరనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆమె చేరిక శని లేదా ఆదివారం ఉంటుందని వెల్లడించాయి. వైఎస్సార్‌టీపీ కాంగ్రెసలో విలీనం చేయాలన్న నిర్ణయానికి వచ్చిన షర్మిల తగిన ముహూర్తం కోసం వేచి చూస్తున్నారు. తెలంగాణ కాంగ్రెసలో ఆమె చేరికను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్, ఆయన వర్గం నేతలు వ్యతిరేకించడం, ఇతర కారణాలతో చేరిక వాయిదా పడుతూ వస్తోంది. సీడబ్ల్యూసీ సమావేశాల్లో పాల్గొనేందుకు సోనియా, రాహుల్.. శనివారం హైదరాబాద్ వస్తున్నారు. శనివారం కానీ ఆదివారం కానీ వారి సమక్షంలో షర్మిల కాంగ్రెసలో చేరనున్నారు.

# నిశ్శబ్ద యుద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే బయటికి వచ్చేస్తారని అంతా భావించారు. కానీ... ఆదివారం రాత్రి చంద్రబాబును రిమాండ్‌కు పంపించారు. రోజులు గడుస్తున్నా ఆయన బయటకు రాకపోవడం, 'స్కిల్' కేసులో అసలు వాస్తవాలు అర్థమవుతుండటంతో జనంలో ఆలోచన మొదలైంది. అది ఆవేశంగా మారి, రోడ్లెక్కి నిరసన వ్యక్తం చేసే దశకు చేరుకుంది.

చంద్రబాబు అరెస్టుపై మొట్టమొదటి బహిరంగ స్పందన హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల నుంచి వ్యక్తమైంది. ఎవరి ప్రమేయం, నాయకత్వం లేకున్నా... సోషల్ మీడియా సందేశాలతోనే జనం కదిలివచ్చారు. ఐటీ కారిడార్‌లోని విప్రో సర్కిల్‌లో వందల సంఖ్యలో ఐటీ ఉద్యోగులు చేరి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఈ స్పందన ఇతర వర్గాలనూ కదిలించింది. అదే రోజు సాయంత్రం కూకట్‌పల్లిలో మరో భారీ ప్రదర్శన జరిగింది. మర్నాడు హైటెక్ సిటీ జంక్షన్‌లో కొన్ని వందల మంది ఐటీ ఉద్యోగులు నిరసన కార్యక్రమానికి రంగం సిద్ధం చేసుకొన్నారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని పంపేశారు. చందానగర్‌లో ప్రదర్శననూ అడ్డుకొన్నారు. అవుటర్ రింగ్ రోడ్డుపై ఈ వారాంతం కార్ల ర్యాలీ నిర్వహించాలని తలపెట్టారు. ఈ ప్రదర్శనల స్ఫూర్తితో విజయవాడలోనూ భారీ నిరసన జరిగింది. వ్యక్తిగత గ్రూపుల్లో సమాచారం పంపుకొని వీరంతా ఒక చోటికి చేరి ఈ కార్యక్రమం జరిపారు. ఇది జరిగేదాకా టీడీపీ నేతలకు కూడా తెలియదు. ఇంత భారీసంఖ్యలో మహిళలు, యువత తరలి రావడం పోలీసు వర్గాలను కూడా నివ్వెరపర్చింది. విజయవాడ, గుంటూరు, విశాఖ నగరాల్లో కాలనీల వారీగా మహిళలు తమ ప్రాంతాల్లో సమావేశాలు పెట్టుకొని సంఘీభావం తెలపాలని నిర్ణయించుకొన్నారు. సమావేశాల వివరాలు పలు గ్రూపుల్లో కనిపిస్తున్నాయి. నిషేధాజ్ఞలను తప్పించుకోవడానికి గుంటూరులో మహిళలు ఒక కల్యాణ మండపంలో శుక్రవారం సమావేశమై నిరసన వ్యక్తం చేశారు. బెంగళూరులోనూ శుక్రవారం ఐటీ ఉద్యోగులు భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం జరిపారు. అమెరికాతోపాటు గల్ఫ్ దేశాల్లోనూ నిరసన ప్రదర్శనలు, సంఘీభావ కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యాసంస్థల్లోనూ విద్యార్థులు చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు రంగంలోకి దిగి యాజమాన్యాలను అప్రమత్తం చేశారు. జగన్ సర్కారు వేధింపులు, అణచివేత వైఖరితో ఇప్పటిదాకా ప్రజలు, మేధావులూ మౌనంగా ఉంటున్నారు. ఇప్పుడా పరిస్థితి పోయింది. కొంతమంది రిటైర్డ్ న్యాయమూర్తులు, ఐఏఎస్ అధికారులు, మేధావులు కలిసి 'సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఫోరం' పేరుతో ఒక వేదిక ఏర్పాటు చేశారు. చంద్రబాబు అరెస్టును ఈ వేదిక తప్పుబట్టింది. ఏ ఆధారాలు చూపకుండా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించింది. దీనిలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తితోపాటు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఉన్నారు. ఈ స్థాయి వ్యక్తులు జగన్ ప్రభుత్వ నిర్వాకాలను ప్రశ్నించడం ఇదే మొదటిసారి. ఈ పరిణామం ప్రజల గళానికి మరింత బలం ఇస్తుందనే అభిప్రాయం వినిపిస్తోంది. చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ మసీదుల్లో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. కొద్దిరోజులుగా ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం చర్చిల్లో జరిగే ప్రార్థనల్లో చంద్రబాబుకు మద్దతు తెలపాలని కోరుతూ కొన్ని క్రైస్తవ సంఘాలు తమ కూటముల్లోని వారికి సమాచారం పంపుతున్నాయి.

# ఉగ్రమూక పీచమణిచేందుకు..

(మొదటి పేజీ తరువాయి)ం

సైనికుడు సైతం ప్రాణాలు కోల్పోయారు. ఇతడు ఎవరనే వివరాలు తెలియరాలేదు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం డ్రోన్లను వినియోగిస్తోంది. వారు పీర్‌పంజాల్ పర్వత శ్రేణుల్లో నక్కడంతో మోర్టార్ షెల్స్‌ను ప్రయోగిస్తోంది. దట్టమైన కొకెర్‌నాగ్ అటవీ ప్రాంతాన్ని భద్రతా దళాలు చుట్టుముట్టాయి. ఇక్కడ పెద్దఎత్తున కాల్పులు, భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందిన ఇద్దరు, ముగ్గురు ఉగ్రవాదులు పీర్ పంజాల్ ప్రాంతంలో నక్కినట్లుగా సైన్యం భావిస్తోంది. వీరిలో స్థానికుడైన లష్కరే కమాండర్ ఉజైర్‌ఖాన్ ఉన్నాడనే అంచనాతో మంగళవారం రాష్ట్రీయ రైఫిల్స్, కశ్మీర్ పోలీసులతో కలిసి గాలింపు చేపట్టింది. అయితే, చీకటి పడడంతో పీర్ పంజాల్ పర్వత పైభాగాలకు చేరుకున్న ఉగ్రవాదులు.. తెల్లవారుజామున దాడికి దిగారు. నాడు పాక్ మూకలు.. నేడు ఉగ్రవాదులు..

కొకెర్‌నాగ్ అటవీ ప్రాంతంలోని పీర్ పంజాల్ పర్వతాలు భూమికి 15 వేల అడుగుల ఎత్తున ఉంటాయి. సైన్యం ఆపరేషన్లకు అత్యంత సంక్లిష్టం. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు సమీపంలో ఉండే ఈ పర్వతాలను ఆక్రమించేందుకు ఒకప్పుడు పాకిస్థాన్ సైన్యం తీవ్రంగా ప్రయత్నించింది. ఇప్పుడవి ఉగ్రవాదులకు ఆశ్రయంగా మారాయి.

**నాన్నా.. జైహింద్**

బుధవారం వీర మరణం పొందిన కల్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోన్‌చాక్ మృతదేహాలకు హరియాణాలోని పానిపట్‌లో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. మన్‌ప్రీత్ అంతిమ యాత్రకు ముందు.. ఆయన కుమారుడు (6) సైనిక దుస్తులు ధరించి జైహింద్ అంటూ సెల్యూట్ చేశాడు. పక్కనే ఉన్న చెల్లెలు కూడా అలాగే చేయడం కంటతడి పెట్టించింది. మేజర్ ఆశిష్ వచ్చే నెలలో జన్మదినం సందర్భంగా గృహప్రవేశం చేద్దామనుకున్నారు. ఆ ఇంటి ముంగిటే ఆశిష్ మృతదేహాన్ని ఉంచడం.. మిత్రులు, బంధువులను కలచివేసింది.

# జీవితాంతం మేం మీకు రుణపడి ఉంటాం

నేను డాక్టర్ అవడం గొప్పగా ఫీలవుతున్నాను, ఇది నా అభిప్రాయమే కాదు నాతోటి విద్యార్థులందరి అభిప్రాయం. ఇన్ని మౌలిక సదుపాయాలతో అధునాతనమైన వైద్య విద్య మాకు అందుతుంది, చాలా సంతోషంగా ఉంది. ఏ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో కూడా ఇన్ని సౌకర్యాలు ఉండవు, మంచి అనుభవమున్న టీచింగ్ స్టాఫ్‌ని కూడా మాకు ఇచ్చారు, చక్కటి హాస్టల్ కూడా ఉంది, మంచి వాతావరణం కూడా ఉంది, మీరు మా విద్యార్థులకు మార్గదర్శకంగా ఉన్నారు, నేను మీకు మాట ఇస్తున్నాను, మీ సంకల్పం వల్లే నా కల నెరవేరింది, ఈ విజయానికి మీరే కారణం, మీలా ప్రజాసేవ చేయాలని, మీ అంత గొప్పగా అయ్యేలా నా వంతు ప్రయత్నం చేస్తాను. ఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు, థ్యాంక్యూ సార్.

-ప్రసూన, వైద్య విద్యార్థిని, విజయనగరం మెడికల్ కాలేజ్ గుడ్ మార్నింగ్ అన్నా, నేను విజయనగరం జిల్లాకు చెందిన అమ్మాయిని, మేం ఎస్టీలం, మా నాన్న దినసరి కూలీ, అమ్మ గృహిణి, నేను చిన్నప్పటి నుంచి సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో చదువుకున్నాను, నీకు ఎంబీబీఎస్ ఎందుకు, రాదని చాలామంది చెప్పారు, కానీ మా జగనన్న వల్ల వైద్య విద్యలో ఇన్ని మార్పులు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. ప్రభుత్వ కాలేజ్ అంటే ముందు భయపడ్డా కానీ తర్వాత చూస్తే చాలా ఆశ్చర్యపోయా, అంతా డిజిటలైజేషన్, స్కిల్ ల్యాబ్స్ ఉన్నాయి, మాలాంటి పేద, మధ్యతరగతి పిల్లలు వైద్య విద్య చదువుతున్నారంటే మీరే కారణం, మా కుటుంబంలోనే కాదు మా ఊరిలోనే మొదటి డాక్టర్‌ను, నేను ప్రజలకు మంచి సేవలు అందిస్తానని మీకు మాట ఇస్తున్నాను,

# నిఫా.. యమ డేంజర్!

ఓ వ్యక్తికి వైరస్ సోకినట్లు తేలింది. నిఫా బారిన పడి గత నెల 30వ తేదీన ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి ద్వారా ఇతనికి వైరస్ సంక్రమించిందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. దీంతో రాష్ట్రంలో నిఫా కేసుల సంఖ్య ఆరుకు చేరింది. వీరిలో ఇద్దరు ఇప్పటికే మరణించారు. నలుగురికి చికిత్స అందిస్తున్నామని, వారి పరిస్థితి నిలకడగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కేసులు పెరుగుతున్న దృష్ట్యా, ఇన్ఫెక్షన్‌కు గురయ్యే అవకాశం ఉన్న వారందరికీ పరీక్షలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మరోవైపు, 11 మంది వ్యక్తుల నమూనాలకు జరిపిన పరీక్షల్లో వారికి నిఫా వైరస్ సోకలేదని తేలటం కేరళకు ఒకింత ఉపశమనాన్ని ఇచ్చింది.

## మణిపూర్ హింసాకాండలో 175 మంది బలి

మొదలైంది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనల్లో ఇప్పటిదాకా 175 మంది మరణించారని, 32 మంది అదృశ్యమయ్యారని, 1,108 మంది గాయపడ్డారని మణిపూర్ పోలీసు శాఖ వెల్లడించింది. మరణించిన 175 మందిలో 96 మృతదేహాలను వారి కుటుంబ సభ్యులు ఇంకా తీసుకెళ్లలేదని, అవి వివిధ ఆసుపత్రుల్లో మార్చురీలోనే ఉన్నాయని పేర్కొంది. అలాగే 9 మృతదేహాలను గుర్తించలేదని వివరించింది. దాడులు, ప్రతి దాడుల్లో 4,786 ఇళ్లు దహనమయ్యాయని తెలియజేసింది. మణిపూర్‌లో హింస మొదలైనప్పటి నుండి ఆయుధగారాల నుంచి 5,668 ఆయుధాలను దుండగులు ఎత్తుకెళ్లారు. వీటిలో 1,329 ఆయుధాలను భద్రతా బలగాలు మళ్లీ స్వాధీనం చేసుకున్నాయి. అల్లరి మూకల నుంచి భారీగా మందుగుండు సామగ్రి, బాంబులను కూడా అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

# వైద్య విద్యలో నవశకం

హైదరాబాద్,: ఒకే రోజు 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభించుకోవడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన రోజని, సువర్ణాక్షరాలతో లిఖించుకోదగ్గ ఘట్టమని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగామ జిల్లాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లో తరగతులను సీఎం కేసీఆర్ శుక్రవారం ప్రగతిభవన్ నుంచి ఒకేసారి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా 9 మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, బోధన సిబ్బంది, ఆయా కాలేజీల్లో ఎంబీబీఎస్ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు. పూర్తి ప్రసంగం ఆయన మాటల్లోనే..ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన రోజు, సువర్ణాక్షరాలతో లిఖించుకోదగ్గ ఘట్టం. రాజకీయ నాయకులుగా మేం అనేక కార్యక్రమాల్లో పాల్గొంటాం. కానీ ఇది చాలా ఆత్మ సంతృప్తి కలిగించే అంశం. రాష్ట్రం ఏర్పడకముందు తెలంగాణవారికి పాలన చేతగాదు అని ఎకసెక్కాలు పలికి, ఎగతాళి చేసిన పరిస్థితులు చూశాం. వాటికి ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నాం. అలాంటి తెలంగాణలో ఈరోజు ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటైంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా 33 జిల్లాలకు కలిపి 34 ప్రభుత్వ మెడికల్ కలేజీలు ఉండేలా రాష్ట్ర క్యాబినెట్ గతంలోనే ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ సాకారం కాబోతున్నది. తెలంగాణ ఏర్పడేనాటికి 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ప్రారంభించే 9 కాలేజీలతో కలిపి మొత్తం కాలేజీల సంఖ్యను 26కు పెంచుకున్నాం. వచ్చే ఏడాది మరో 8 కాలేజీలు ప్రారంభం కాబోతున్నాయి. వాటి ఏర్పాటుకు ఇప్పటికే క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. లాంఛనాలు పూర్తి చేసుకొని వచ్చే ఏడాది ప్రారంభించుకుంటాం. ఒకప్పుడు గంజి కేంద్రాలు నడిచిన పాలమూరు జిల్లాలో ఈరోజు అద్భుతంగా వ్యవసాయం పరుగులు పెట్టడమే కాకుండా, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభించుకునే స్థాయికి చేరుకున్నాం. గతంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా లేని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పుడు ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయి. ఒక్క కాలేజీ కూడా లేని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పుడు మూడు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఇది మనం సాధించిన గొప్ప విప్లవం. అడవిబిడ్డలు నివసించే ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్ వంటి ప్రాంతాలను జిల్లా కేంద్రాలుగా చేసుకోవడమే కాదు, అక్కడ మెడికల్ కాలేజీలు స్థాపించుకొని అద్భుతాన్ని సాధించబోతున్నాం.

తెలంగాణ ఏర్పడినప్పుడు 2,850 మెడికల్ సీట్లు మాత్రమే కలిగి ఉన్న తెలంగాణలో ఈరోజు 8,517 మెడికల్ సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 26 కాలేజీలు, రాబోయే సంవత్సరం ప్రారంభించే ఎనిమిది కాలేజీలు, ప్రైవేట్ మెడికల్ కాలేజీలు కలిపి రాష్ట్రం ఏటా 10వేల మంది డాక్టర్లను తయారుచేసే స్థాయికి చేరుకుంటున్నది. మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తికి రక్తంలో తెల్ల రక్తకణాలు పనిచేసినట్టే.. తెలంగాణ నుంచి తయారుకాబోతున్న తెల్లకోటు డాక్టర్లు రాష్ట్రానికే కాదు.. దేశ ఆరోగ్య వ్యవస్థను కాపాడటంలో కీలకంగా పనిచేస్తారు. వైద్య కళాశాల అంటే మామూలు పాఠాలు చెప్పే విద్యాసంస్థ కాదు. 34 వైద్య కళాశాలలు అంటే 34 అద్భుతమైన దవాఖానలు. ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాలలో ఎక్కడికక్కడ వందల పడకలతో, అద్భుతమైన వైద్య సదుపాయాలతో దవాఖానలను ఏర్పాటు చేసుకునే అవకాశం మనకు కలుగుతున్నది. మెడికల్ కాలేజీల నుంచి ఏటా వచ్చే 10వేల మంది డాక్టర్లతో తెలంగాణ సమాజానికే కాదు.. భారత సమాజానికి బ్రహ్మాండంగా సేవ చేసే అవకాశం కలుగుతుంది. మీకు పరిపాలన చేతగాదు అని హేళనకు గురైన తెలంగాణ ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నదంటే.. దేశంలో ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లున్న ఏకైక రాష్ట్రంగా నిలిచింది. తెలంగాణ ఏర్పడిననాడు ప్రభుత్వ దవాఖానల్లో 17 వేల పడకలు ఉండేవి. అవి కూడా అమాంబాపతు. ఎందుకూ పనికిరాకుండా, బెడ్ షీట్లు లేకుండా, పూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం చేసిన కార్యక్రమాల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో 34 వేల పడకలకు చేరినం. ఇది మనం సాధించిన ఘనత. గతంలో హైదరాబాద్ అంటే గాంధీ, నిలోఫర్, ఉస్మానియా అని మాత్రమే గుర్తుకువచ్చేవి. కానీ నగరంలో అద్భుతమైన వైద్య సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో టిమ్స్ (తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) అనే బ్యానర్ కింద నాలుగు అద్భుతమైన దవాఖానలు నిర్మిస్తునాం. ఎల్బీనగర్, గచ్చిబౌలి, అల్వాల, ఎర్రగడ్డలో వెయ్యి పడకల చొప్పున సూపర్ స్పెషాలిటీ దవాఖానలు కడుతున్నాం.

# అంగన్వాడీ ఉద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ

### డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంఘీభావం




**జగిత్యాల, సమ సమాజం:** అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను రాష్ట్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ లకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగిత్యాల డీసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.అంగన్వాడి ఉద్యోగులను పర్మినెట్ చేస్తూ కనీస వేతనం,గ్రాట్యుటీ,రిటైర్ బెనిఫిట్స్ తో పాటుగా ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రోజున బుగ్గారం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సంఘీభావాన్ని తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఆదేశాలను గ్రామ గ్రామాన అమలు పర్చడంలో అంగన్వాడి ఉద్యోగులు ముందుంటారని,అలాంటి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తుంటే స్థానికంగా ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ కనీసం వారి దగ్గరకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నది లేదని,వారి సమస్యల గురించి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ప్రభుత్వం వారి సమస్యల పైన స్పందించకపోవడంతోనే తప్పని పరిస్థితుల్లో ఉద్యోగులు సమ్మెకు వెళ్ళడం జరిగిందనిఅన్నారు. అంగన్వాడీ లు చేసే న్యాయ పోరాటంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాల అండగా ఉంటామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంజిత్,కుమ్మరి రాజన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు








### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల, సమ సమాజం:** ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా ప్రతినిధులకు ఓటరు నమోదు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించామని తెలిపారు. భారత ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిర్ణీత సమయానికి మన దేశంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతీ సంవత్సరం అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు . ఓటు హక్కు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నామని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఓటరు నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం, మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. దివ్యాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నామని, మరణించిన, శాశ్వతంగా వెళ్ళిపోయినా నిబంధనల మేరకు వారి పేర్లను తొలగిస్తున్నామని, ఎప్పటికప్పుడు ఎలక్టోరల్ జాబితాను నవీకరిస్తున్నామని తెలిపారు. 18-19 ఏళ్ళ వయస్సు కలిగిన యువతను ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు ప్రత్యేకంగా ఎన్నికల కమీషన్ సంవత్సరంలో 4 దఫాలలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించందని అన్నారు. ప్రతీ సంవత్సరం జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 అక్టోబర్ 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు వయస్సు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఓటరు నమోదు మార్పులు చేర్పులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువత పేర్లను సుమారు 15 వేల మంది ఓటరుగా నమోదు చేసుకోవలసి ఉందని సూచనప్రాయంగా తెలుపుతూ మీడియా ద్వారా అట్టి యువతకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ నెల 19 నాటికి ఓటరు నమోదు కార్యక్రమం ముగుస్తున్నప్పటికి, అక్టోబర్ 1, 2023 నాటికీ 18 ఏళ్లు నిండిన వారు కూడా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తుది ఓటరు జాబితాలో తమ పేరు పరిశీలించుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉంటుందని, తన పేరుతొ పాటు కుటుంబ సభ్యుల పేర్లను కూడా జాబితాలో సరి చూసుకోవాలని వివరించారు. కళాశాల స్థాయిలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ లను, చునావ్ పాఠశాలను, కళాశాలలో అంబాసిడర్లను నియమించామని తెలిపారు. కళాశాల స్థాయి నుండి ఎన్నికల నిర్వహణకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ కుల మతాలు, వివిధ వర్గాల ప్రజలతో భారతదేశం ముందే ఉందని, ఆనాటి కాలంలో వివిధ ప్రాంతాలలో సంస్థానాలు ఉండేవని, నిరక్షరాస్యులు, పేద వర్గాల వారు, బానిసలు నివసిస్తుండేవారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రజా స్వామ్య దేశంగా అవతరించిందని తెలిపారు. ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా భారత రాజ్యాంగం రచించుకోని ఆ దిశగా పయనిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. అర్హత గల ప్రతీ యువత తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకొని నిర్భయంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా మీడియా మిత్రులతో స్వీప్ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని, భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా నిలవడం జరిగిందని, ఆనాటి యూరోపిన్ దేశాలలో జరిగిన కార్యక్రమాలపై వివరంగా తెలిపారు. మన దేశంలో ఓటు హక్కు వినియోగింకునేందుకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు తన పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.

అంతకుముందు ఎస్సి కార్పోరేషన్ ఈ.డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదుకు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, నమోదు చేసిన ఓటర్ల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో గడప గడపకు కాంగ్రెస్

**జగిత్యాల ,సమ సమాజం:**కాంగ్రెస్ హయాంలోనే అన్నివర్గాలకు న్యాయం జరిగిందని,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధర్మపురి నియోజకవర్గ%శీ% కాంగ్రెస్ నాయకులు గజ్జెల స్వామి అన్నారు. ధర్మపురి మండలం దొంతపూర్, జైనా, మగ్గిడి, రాజారాం ,ధమ్మన్నపేట గ్రామాల్లో శుక్రవారం గజ్జెల స్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు గడప,గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా అధిష్టానం మేనిఫెస్టో రూపొందించిందని స్వామి అన్నారు.

ఇల్లిల్లు తిరుగుతూ కాంగ్రెస్ కు మద్దతు తెలపాలని కోరుతున్నారు. గ్రామాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత ఉందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆధరిస్తారన్న నమ్మకముందన్నారు.



# హలో మాల – చలో ఢిల్లీ!

### తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నీరుడి వీరస్వామి



**జిన్నారం సమ సమాజం:** ఈనెల 18న ఢిల్లీ లోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ వద్దు-ఏకీకరణ ముద్దు అనే అంశంపై ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన హలో మాలా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సంగారెడ్డి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నీరుడి వీర స్వామి కోరారు. ఈ నెల 18 నుండి 22 వరకు కొనసాగుతున్న పార్లమెంట్ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ కోరుతున్నందున వర్గీకరణకు వ్యతిరేకంగా కార్యక్రమం తీసుకోవడం జరిగింది.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం



### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్/ సమ సమాజం:**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధుల, దివ్యంగుల, ట్రాన్స్ జెండర్ ఆరోగ్య సంరక్షణ కోసం మొబైల్ మెడికేర్ యూనిట్ పేరిట ఉచిత వైద్య చికిత్స సంచార వాహనం ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంబించారు. ఈ వాహనంలో ఎసి సౌకర్యంతో కూడిన 3 చికిత్స అందించే బెడ్ చేర్స్, ఆక్సిజన్ కిట్, రక్త నిధి ఫ్రీజర్ తో కూడిన ఆధునిక వైద్య సౌకర్యాలతో వాహనాన్ని రూపొందించారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాలకృష్ణ ,డా.కృష్ణ తేజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా నరేష్ , సర్పంచ్ నడెం రత్నమాల శంకర్,నాయకులు బక్కశెట్టి ఆంజనేయులు,ఆకుల రాజన్న, వెంకటేష్ ,తిరుపతి,రాజేందర్, గిరీష్, అభి, అబ్దుల్లా, శ్రీనివాస్, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన 30 మంది బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు..

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.



**జగిత్యాల టౌన్/ సమ సమాజం:** జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఉప సర్పంచ్ ఏం ఏ బాఖీ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరోజొద్దిన్ మన్సూర్ అధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, నాయకులకు అభినందించారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**జగిత్యాల టౌన్/ సమ సమాజం:** జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ సజావుగా సాగుతోంది. పరీక్ష నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయగా అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. మానస స్కూల్లోని టెట్ పరీక్ష కేంద్రాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆకస్మిక షేక్ యస్మిన్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా కేంద్రాల సూపర్వైజర్,లు ఇన్విజిలేటర్లతో కలెక్టర్ మాట్లాడారు.

# జిల్లా పోలీసులకు రేయిన్ కోట్స్ పంపిణీ



**జగిత్యాల టౌన్/సమ సమాజం:** జిల్లా పోలీసులకు మంజూరు అయిన నూతన రెయిన్ కోట్స్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో పంపిణీ చేశారు. విదినిర్వహణలో పోలీసు వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుండి తెప్పించి సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటస్వామి,ఆర్.ఐ లు జానీమియా ,రామక్రిష్ణ , ఆర్ ఎస్ ఐ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీకి స్వచ్ఛ సర్వేక్షన్ అభినందనీయం

**గ్రామాలను ఆధునీకరించడంలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ**

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి సెప్టెంబర్ సమ సమాజం:** గ్రామ పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షన్ కు ఎంపిక అయ్యేవిధంగా సేవలు అందించి పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును తీసుకురావడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలం లోని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్ పెద్దపల్లి ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలవగా సర్పంచ్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాలలో తమ సేవలను అందించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని, అందులో భాగంగా గర్రెపల్లి గ్రామం స్వచ్ఛ సర్వేక్షన్ కు రాష్ట్ర స్థాయిలో ఎంపికై అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను అభినందిస్తూ ముందు ముందు గ్రామంలో మరిన్ని సేవలు అందించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనవేణి మధు, పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభలో పాల్గొన్న సిపిఐ నేత పాలమాకుల జంగయ్య




**సమ సమాజం్ మహేశ్వరం:** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో విఆర్ఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవ సభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రా చారి లు మాట్లాడుతూ తెలంగాణలో సాయుధ పోరాటం చేయటం వల్లనే నేడు అనగారిన వర్గాల ప్రజలకు భూముల దక్కయని కమ్యూనిస్టులు పోరాటమే ప్రధాన కారణమని తెలిపారు. బిజెపి మతం పేరుతో ప్రజలను విడదీసేందుకు సాధ పోరాటం తామే చేసేమని అది ముస్లింలకు వ్యతిరేకంగా చేశామని చరిత్రకు మసిబోసి మామిడికాయ చేయాలని ప్రయత్నం చేస్తుందని గ్రామాల్లో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, కో కన్వీనర్ ప్రవీణ్ గౌడ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర గణేష్, దేవేందర్ గౌడ్, నరసింహ ,బ్రహ్మచారి, నరేందర్, ఎన్ యాదగిరి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాల ఏబిసిడి వర్గీకరణకై మండల కేంద్రంలో మహాదీక్షలు

**పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి ఎమ్మార్పీఎస్ నేత శ్రీకాంత్ మాదిగ**



**పృథ్వి న్యూస్ మంచాల:** రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ మహా దీక్షలు పీడిత వర్గాల ఆశాజ్యోతి మహాజననేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు ప్రదీప్ గౌడ్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనొల్ల నరసింహ మాదిగ ఇబ్రహీంపట్నం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ కొమ్ము మహేష్ మాదిగ గార్ల సూచనల మేరకు రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏ బి సి డి వర్గీకరణకై సాధనకై మహా దీక్షలు ప్రారంభించారు. ఈ పార్లమెంట్ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టుకుంటే రాబోయే ఎన్నికలలో మాదిగల మరియు మాదిగ ఉపకులాల ఆగ్రహానికి బిజెపి ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఇంచార్జ్ కందికంటి ఆనంద్ మాదిగ తిప్పాయిగూడ సర్పంచ్ మాదిగల ముద్దుబిడ్డ శివరాల పాండు మాదిగ, దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన మంచాల మండలం జడ్పిటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు సదివాల కుమార్ ఏర్పుల మహిపాల్ మంచాల మండలం సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు అందని దళిత బంధు



**నూతనకల్సమ సమాజం:** నూతనకల్ మండల పరిధిలోని నిరసనపల్లి గ్రామంలో అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గంట నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు కేటాయిస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు గ్రామంలో ఊరేగింపు కూడా చేశారు అర్హులైన పేదలకు ఇవ్వకుండా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు ఇంతకుముందు కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు అందరికీ సంక్షేమ పథకాలను మీరు పేదలకు మాత్రమే అందించేది బిఆర్ఎస్ పార్టీ మాత్రం తమ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు వర్తించేలా చేస్తుందని ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఎత్తుకున్న వారికి మళ్ళీ దళిత బంధు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిఎస్పి మండల అధ్యక్షులు గంట లింగరాజు నరేష్ రామకృష్ణ రవి శంకర్ ఎల్లయ్య మధుసూదన్ మధుకర్ రమేష్ వెంకన్న భిక్షం ఎల్లయ్య శ్రీను ఉప్పమ్మ నాగలక్ష్మి సుజాత నాగమణి రాధిక కావ్య పుష్ప పద్మ రాజేశ్వరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల జీవనోపాధికి చేపలు పంపిణీ చేసిన జిల్లా అధికారి సుకీర్తి



**పృథ్వి న్యూస్ ఆదిభట్ల మున్సిపాలిటీ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికుల జీవనోపాధి పెంపుదల కోసం ప్రత్యేక చేపల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నది. ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ఈరోజు ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ గ్రామానికి చెందిన ముదిరాజ్ మత్స్య కార్మికులకు జిల్లా మత్స్యశాఖ అధికారిని సుకీర్తి మేడం చేతుల మీదుగా 1,50,000 చేప పిల్లలను అందజేయడం జరిగినది. వాటిని గ్రామములో గల వివిధ చెరువులలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ముదిరాజ్ మత్స్యకారులు వదలడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొంగరకలాన్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాకి రాజగోపాల్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ గోపగల్ల మహేందర్, సొసైటీ డైరెక్టర్ కాకి సుమన్, ముదిరాజ్ పెద్దలు కాకి వేణు గోపాల్, గోదాసు రవీందర్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎల్బీనగర్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : గంట శ్రవణ్ కుమార్

**ఎల్బీనగర్ సమ సమాజం:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, రాబోయే ఎన్నికల్లో ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గంట శ్రవణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఎల్బీనగర్ లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రజలు కృషి చేయాలని కోరారు. పేద ప్రజల కోసం 108, 104 అత్యవసర సర్వీసులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ గృహాలు, ఫీజు రీయింబర్స్ మెంట్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమాన్ని చూసి సోనియా గాంధీ చలించిపోయారని, ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్ళు, నిధులు, నియమకాలు వస్తాయని ఆశించిన ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. ఎల్బీనగర్ గడ్డా, కాంగ్రెస్ అడ్డా అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సూపరిపాలన, సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని గంట శ్రవణ్ కుమార్ ప్రజలను కోరారు.

## జహీరాబాద్ బాల్ నగర్ కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ వినతి పత్రం సమర్పించిన సింగర్ పటేల్ సంధ్య



**జహీరాబాద్ సమ సమాజం:5 :** జహీరాబాద్ అల్లిపుర్.బాల్ నాగర్ కాలనీ లొ రోడ్స్ మరియూ మురికి కాలువలు సరిగా లేక కాలనీ వాసులు ఇబందులు పడుతున్నారు డెంగ్యూ మరియూ. మలేరియా జ్వరాలతో చిన్నపిల్లలు ఇబందులు పడుతున్నారు అని కాలనీకి సంబందించిన సింగర్ పటేల్ సంధ్య అన్నారు.రాకపోకలు సరిగా లేవు అని వెంటనే కాలనీ కి రోడ్స్ మరియూ మోరిలు సంక్షన్ చేయాలి అని వారు శుక్రవారం నాడు.మునిసిపల్ కౌన్సిలర్ కాలనీ వాసులు వినతి పత్రం అందించారు.

## పుల్కాల్ మండలంలోని మంత్రి హరీష్ రావు పర్యటన



**పుల్కల్ సమ సమాజం:**పుల్కల్ మండలంలోని సింగూర్ డ్యామ్ లో చేపల పిల్లల విడుదల కార్యక్రమం, 12 గంటలకు మంత్రి హరీష్ రావు పాల్గొంటారు,అలాగే బస్వపూర్ ఏ ఎస్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణాలక్ష్మి చెక్కులు , మైనార్టీ బంధు చెక్కులు , వికలాంగులుగా పెరిగిన పెన్షన్ పంపిణి కార్యక్రమం ఉంది. ఈ కార్యక్రమనికి ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జడ్పీఛైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి విచ్చేయుచున్నారు కావున మండలంలోని అన్ని మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, గ్రామాల, సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీపీ,గ్రామ అధ్యక్షులు, పార్టీముఖ్యనాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ శాఖల అధ్యక్షులు సోషల్ మీడియా, నాయకులు, పాల్గొని, విజయవంతంచేయగలరు.

## ఉల్లాస్ మాదిగ ఆద్వర్యంలో రెండవ రోజు జహీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే దీక్ష..




**జహీరాబాద్ సమ సమాజం:**ఈట్టి దీక్షకు మద్దతుగా రాయికొటి నర్సింములు మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉపాధ్యక్షులు ప్రారంభించి మాట్లాడుతూ. జనాభా దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సిన వాటా వారికి న్యాయబద్ధంగా దాక్కాల్సిందే అని పెర్కొన్నారు.. ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పియస్ నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూ..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఈ నెల 18 నుండి 22 వరకు జరిగే ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో నే ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈట్టి కార్యక్రమంలో..మహాజన సోషలిస్ట్ పార్టీ జహీరాబాద్ కన్వీనర్ జైరాజ్,నాయకులు.. పద్మారావు, సిమోన్, దయానంద్,మాణిక్ లు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**వంగూరి దామోదర్**

**నాగారం సమ సమాజం:** నాగారం మండలం లోని ఫనిగిరి స్టేజ్ వద్ద ఏర్పాటు చేస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు టెక్నో డిడ్ ఐటీ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నిర్వాహకులకు శుక్రవారం బుక్క రాజు తిరుపతి కి అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని సమాజంలోని ప్రతి ఒక్కరి మంచి కొరకు తన జీవితమంతా ఎంతో కష్టపడి భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికి అంకితం ఇచ్చిన అంబేద్కర్ విగ్రహానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందజేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న అంటరానితనం అసమానతలు వివక్ష లేనటువంటి ఒక మానవత్వంతో కూడుకున్న సమాజం ఏర్పాటు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బుక్కరాజు తిరుపతి తిగుళ్ల నరసయ్య,గంట సోమిరెడ్డి,వంగూరి సోమయ్య, వంగూరి అబ్బులు,ఎలా పాపయ్య,వంగూరు వెంకటయ్య,పేరాల గోపి,వంగూరి సందీప్,తిగుల్లా శేఖర్,బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in